RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక

**మంచిమాట**

నీ జీవితంలో రంగులు వెలిసిపోయినప్పుడు నీ చుట్టూ ఉన్నవాళ్ళ అసలు రంగు బయటపడుతుంది. తట్టుకుని నిలబడు చాలు. నీ జీవితంలో ఇంద్రధనుస్సు తప్పక విరుస్తుంది.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 268

శనివారం, సెప్టెంబర్ 12, 2026, పేజీలు - 4 వెల : 2/-

### రీజినల్ రింగ్ రోడ్డుకు బీజేపీ సహకరించాలి..

# కేంద్రం ముందుకు రావాలి



**హైదరాబాద్, సెప్టెంబర్ 11:** రీజినల్ రింగ్ రోడ్డు రాష్ట్రంలోని భారతీయ జనతా పార్టీ సహకరించాలని.. కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు వస్తే జిల్లాలకు కనెక్టివిటీ పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అప్పుడు ఐటీ కంపెనీలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. శుక్రవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. డేటా సెంటర్ల కోసం రూ.70 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని వివరించారు. డేటా సెంటర్ల విషయంలో కేంద్రం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్లో గూగుల్ ఇంకుబేషన్ హబ్ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే అక్కడకు కంపెనీలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. గత ప్రభుత్వంలో కొన్ని జిల్లాల్లో ఐటీ టవర్లను నిర్మించి వదిలేశారని చెప్పారు. అవి చాలా వరకు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంటేనే ఐటీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇచ్చి కంపెనీలను రప్పించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ఆదిలాబాద్‌లో ఐటీ టవర్ ప్రారంభిస్తామని మంత్రి వివరించారు. పెద్దపల్లిలో యాంకర్ పార్టనర్ కోసం వెతుకుతున్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# ఫాంహౌస్‌లో కేసీఆర్ కుట్ర

## మహిళా అధికారుల ముందు అభ్యంతరకరంగా వ్యవహరించారు:

- శాసనసభ సజావుగా జరగకుండా కేసీఆర్ ఫాంహౌస్‌లోనే కుట్రలు జరిగాయన్న రేవంత్ రెడ్డి
- ప్రజాప్రతినిధులను, పోలీసులను దూషిస్తూ మూడు రోజులు సభను అడ్డుకున్నారని మండిపాటు
- బీఆర్ఎస్ కుట్రలను కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సమర్థవంతంగా తిప్పికొట్టారని ప్రశంస



శాసనసభను సజావుగా సాగనివ్వకుండా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఆయన ఫాంహౌస్‌లోనే కుట్రలు పన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అధికారం పోయినా అహంకారం వీడని బీఆర్ఎస్ నాయకులు పోలీసు అధికారులను, ప్రజాప్రతినిధులను దూషిస్తూ మూడు రోజుల పాటు సభాకార్యక్రమాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఈరోజు నిర్వహించిన కాంగ్రెస్ శాసనసభా పక్ష (సీఎల్పీ) సమావేశంలో ఎమ్మెల్యేలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సభలో అధికారులపై అనుచితంగా ప్రవర్తించడమే కాకుండా, సభాపతిని అత్యంత తీవ్ర పదజాలంతో దూషించారని, మహిళా అధికారుల ముందే టీషర్టులు విప్పి అభ్యంతరకరంగా నిరసన తెలపడం బీఆర్ఎస్ ఎమ్మెల్యేల దిగజారుడుతనానికి నిదర్శనమని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన దళితులు నడిచిన నేలను బీఆర్ఎస్ నేతలు శుద్ధి చేసి దళితులను ఘోరంగా అవమానించారని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభం నుండి జరిగిన ఈ అవాంఛనీయ ఘటనలన్నింటిపై ప్రభుత్వం తరఫున సమగ్ర విచారణకు ఆదేశించామని వెల్లడించారు. బీఆర్ఎస్ కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే రాజకీయంగా ఎదిగిన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లాంటి నాయకులు ఇప్పుడు అదే పార్టీకి నష్టం చేయాలని చూడటం దారుణమని సీఎం అన్నారు. కాంగ్రెస్ అవకాశం ఇవ్వకపోయి ఉంటే వారు రాష్ట్రస్థాయి నాయకులుగా ఎదిగేవారా? అని ప్రశ్నించారు. పోలీస్ సిబ్బందిలో కూడా కేటీఆర్‌కు తన రూపమే కనిపిస్తున్నట్టుందని, అందుకే అధికారులపై అంత ఆక్రోశంతో దాడులకు తెగబడుతున్నారని ఎద్దేవా చేశారు. పాలనాపరంగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల మైలురాయిని పూర్తి చేసుకున్న సందర్భంగా, చేపట్టిన సమగ్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సీఎం వివరించారు. చారిత్రక భవనంలో శాసన మండలిని పునఃప్రారంభించుకోవడమే కాకుండా, అసెంబ్లీలోని సెంట్రల్ హాల్‌ను ప్రారంభించి మాజీ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు పేరు పెట్టామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, కేంద్రం చేపట్టబోయే జనాభా లెక్కల్లోనూ ఈ తెలంగాణ నమూనాను అమలు చేసేలా ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఇదే సమయంలో 'ఎస్ఐఆర్' పేరుతో లక్షలాది ఓట్లను తొలగించే పెద్ద కుట్ర జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

# రేవంత్ రెడ్డిని కలిస్తే తప్పేంటి.



**హైదరాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తన భేటీపై సాగుతున్న ప్రచారానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెరదించారు. ముఖ్యమంత్రి, తాను ఎప్పుడూ కలహించుకోవాలని కొందరు కోరుకుంటున్నారని ఆయన ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధి కి, నిధుల మంజూరు కోసం ముఖ్యమంత్రిని, ఉప ముఖ్యమంత్రిని కలవడంలో తప్పేముందని ఆయన ప్రశ్నించారు. అభివృద్ధి పనుల నిమిత్తం వారిని కలవడం అనివార్యమని, దీనికి రాజకీయ అర్థాలు ఆపాదించవద్దని కోరారు. ముఖ్యమంత్రితో తనకు అభిప్రాయ భేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి సహజమైనవని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి పదవి కోసం తాను ముఖ్యమంత్రికి లొంగిపోయినట్లు కొందరు, ఇద్దరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయని మరికొందరు చేస్తున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. "ముఖ్యమంత్రిని కలిస్తే లొంగిపోయినట్లు, కలవకపోతే దూరం పెరిగినట్లు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నేను, సీఎం ఘర్షణ పడాలని కొందరు ఆశిస్తున్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు.

# అసెంబ్లీలో న్యాయం జరగట్లేదు.. అందుకే ఢిల్లీలో ఫిర్యాదు చేశాం



**హైదరాబాద్:** అసెంబ్లీ ముందు బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేపై దాడి జరిగిందని ఆరోపిస్తూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, జాతీయ మానవ హక్కుల కమిషన్ మెంబర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. 'దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో అసెంబ్లీ గేటు వద్ద రసాభాస జరిగింది. ఈ సంఘటన కౌరవసభను తలపిస్తోంది. మహిళా ఎమ్మెల్యేల జుట్టుపట్టుకుని లాగారు. పురుష ఎమ్మెల్యేలను కిందపడేసి తొక్కేశారు. పోలీసుల గొడవల్లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కింద పడిపోయారు. 30ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న మమ్మల్ని అసెంబ్లీ లోపలికి ఎందుకు అనుమతించలేదు. కనీసం మహిళా ఎమ్మెల్యేలనైనా అనుమతించమని అడిగితే పోలీసులు వినిపించుకోలేదు. ముఖ్యమంత్రే మాపై దాడికి ఆదేశాలు జారీచేశారని నేను నమ్ముతున్నాను' అని సబిత పేర్కొన్నారు. 'అసెంబ్లీ సమావేశంలో అయినా మాపై జరిగిన దాడి గురించి చర్చ జరుపుతారనుకున్నాం. సీఎం రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల మంత్రి, డీజీపీ ఈ సంఘటన గురించి మాట్లాడుతారని అనుకున్నాం. కానీ ఎవరూ నోరు మెదపలేదు. మాపై దాడిచేసి, మాపైనే కేసులు పెట్టారు. ఎమ్మెల్యేలు లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులు చేశారు. స్పీకర్‌ను మా ఎమ్మెల్సీ ఏమో అన్నారని ఆరోపించారు. కేసీఆర్ ఇంటిపైకి చావుడప్పు కొట్టమని మనుషుల్ని పంపారు. ఇవన్నీ సీఎం డైరెక్షన్‌లోనే నడిచాయి. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దాడులకు కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. మాకు జరిగిన అవమానాన్ని సభలో చెప్పుకునేందుకూ అవకాశమివ్వలేదు. మాకు అసెంబ్లీలో న్యాయం జరగలేదు.. అందుకే ఢిల్లీకి వచ్చాం. ఇది ముఖ్యమంత్రి సిగ్గుపడాల్సిన విషయం' అని సబిత మండిపడ్డారు. వంద రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని సబిత అన్నారు.

### సంక్షేమ క్యాలెండర్

# రూపొందించండి



**అమరావతి, సెప్టెంబర్ 11:** వెలగపూడి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశం శుక్రవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల అమలుపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్షేమ క్యాలెండర్ రూపొందించాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ఏయే సంక్షేమ పథకాలు.. ఏయే తేదీల్లో ఇస్తున్నామనే అంశాన్ని తేదీలతో సహా వెల్లడించాలని సూచించారు. సంక్షేమం కింద అందిస్తున్న నగదు సద్వినియోగం చేసుకునే అంశంపై.. లబ్దిదారుల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని వారికి స్పష్టం చేశారు. కులవృత్తులకు సంబంధించి వాల్యూ అడిషన్ చేసేలా.. కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. చేనేత, చేతి వృత్తుల కేంద్రాలను ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు సంక్షేమ పండగలు చేద్దామని వారికి వివరించారు. కాపు కార్పొరేషన్ లోన్‌ల విషయంలో.. ఎక్కడైనా నిధులు ఉండిపోతే వాటిని వెంటనే వాడాలని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. నిధులు లేకపోతే తన దృష్టికి తీసుకురండి.. వెంటనే మంజూరు చేస్తానని అన్నారు. ఫ్యామిలీ మ్యాపింగ్ పేరుతో ఇష్టానుసారం పెన్షన్లు, ఇళ్లు కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అది కరెక్ట్ కాదు. అని చెప్పారు. పెద్ద బాలకు అధిక ప్రయోజనాలు కల్పించేలా.. పాలసీలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### కేసీఆర్ ప్రజల గురించి ఆలోచిస్తే రేవంత్ రెడ్డి

# భూముల గురించి ఆలోచిస్తున్నాడు



**హైదరాబాద్:** కేసీఆర్ ప్రజల గురించి ఆలోచిస్తే సీఎం రేవంత్ రెడ్డి భూముల గురించి ఆలోచిస్తున్నాడని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో 22ఏ నిషేధిత జాబితా స్కాంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రంలో నేడు 22ఏ భూముల గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సీఎం రేవంత్ భూముల చుట్టూ తిరుగుతున్నాడు. రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీనివాస్ రెడ్డి పొంగులేటి రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారారని విమర్శించారు. ఒక్క కలం పోటుతో ఊళ్లకు ఊళ్లను 22ఏలో పెట్టిస్తున్నారు. గ్రామాలకు గ్రామాలను 22ఏలో పెట్టడమేంటని ప్రశ్నించారు. భూమి ప్రజల ఆస్తి, వారి హక్కు అనే విషయాన్ని మర్చిపోవదన్నారు. ఈ ప్రభుత్వం భూమిని మార్కెట్ వస్తువులా చూస్తున్నది. నిన్నటి వరకు హైడ్రా, నేడు 22ఏ పేరుతో ప్రజలతో చెలగాటమాడుతున్నారు. ప్రభుత్వమే ప్రజలకు భరోసా లేకుండా చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఇక ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్‌సీయూ భూములను బాంబే స్టాక్‌ఎక్స్చేంజ్‌లో కుదువపెట్టి 10 వేలే కోట్ల అప్పు తీసుకొచ్చారు. రేవంత్ ఏం చేసినా దానికి వెనుక భూములను కాజేసే కుట్ర ఉంటుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వాన్ని ప్రజలే 30 పర్సంటేజ్ ప్రభుత్వం అంటున్నారని గుర్తు చేశారు. మేము సెంటు భూమి కూడా 22ఏ లిస్టులో పెట్టలేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వమే పెట్టిందని మంత్రి పొంగులేటి అంటున్నాడు. కానీ వివిధ జిల్లాల్లో పెద్ద ఎత్తున 22ఏ లిస్టులో పెడుతూ కలెక్టర్లకు లేఖలు రాసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. వారు సీసీఎల్ ఆదేశాలతోనే ఇలా చేశామని చెప్తున్నారు. భూభారతిలో దేవాదాయ, వక్ఫ్ భూములు లేవు. పెట్టాల్సినవి పెట్టకుండా ప్రజల ఆస్తులను పెట్టారని విమర్శించారు.

### యువత నిజాయతీగా కష్టపడుతున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరుస్తోంది

**న్యూ ఢిల్లీ :** భారత విద్యావ్యవస్థపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. లక్ష లాది మంది యువత నిజాయతీగా కష్టపడు తున్నప్పటికీ, ఈ వ్యవస్థ వారిని నిరాశపరు స్తోందని మండిపడ్డారు. వ్యవస్థలోని వైఫల్యా లను ప్రతిరోజూ అనుభవిస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల గొంతును వినడం ద్వారానే ఈ వ్యవస్థను బాగు చేయడం సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న పేపర్ లీకులు, అధిక ఫీజులు, శిథిలావస్థకు చేరుతున్న మౌలిక సదుపాయాల గురించి శుక్రవారం ఎక్స్? వేదికగా ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు."భారత విద్యా వ్యవస్థ ఏ తరాన్ని అయితే ఉన్నత స్థాయికి తీసుకురావాలో అనుకుంటుందో, అదే తరాన్ని విఫలం చేస్తోంది. అయితే, ప్రతిరోజూ దాని వైఫల్యాలను అనుభవిస్తున్న వారి మాట లు వినడం వల్లే ఆ సమస్యను సరిద్దిదడం సాధ్యమవుతుంది. కోల్పోయారు? విద్యార్థు లు, వారి తల్లిదండ్రులు, మీ అనుభవాలను నాతో పంచుకోండి."

# తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు'

### అన్నట్లుగా రేవంత్, పొంగులేటి వ్యవహారం



**హైదరాబాద్:** 'తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు' అన్నట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 'కొండల్, తొండల్, అనకొండల్' అన్నట్లుగా కొండల్‌రెడ్డి, తొండల్‌రెడ్డి రాష్ట్రంపై విరుచుకుపడి దోచేస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలది అంతులేని దోపిడీ అని, అన్నదమ్ములది దారుణమైన భూబాగోతమని ఆరోపించారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, భూముల పరిస్థితిపై అనేక అనుమానాలు ఉండేవని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ పాలనలో ఆరు నెలల్లోనే కరెంటు, మంచి నీటి సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. రియల్ ఎస్టేట్‌కు ఊతమిచ్చేలా కేసీఆర్ ఒకే రోజు పలు జీవోలు ఇచ్చారని తెలిపారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు, బాసర నుంచి భద్రాచలం వరకు వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందించారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో రూ.5 లక్షలుగా ఉన్న ఎకరం భూమి విలువ రూ.50 లక్షలకు పెరిగిందన్నారు. దీంతో భూమిని నమ్ముకుంటే నష్టం జరగదనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని, ఆ నమ్మకంతోనే ప్రజలు కొంత భూమిని కొనుగోలు చేసేవారని తెలిపారు.

# దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఖబడ్దార్

- ఎర్రవల్లి ఘటనపై భగ్గుమన్న పటాన్‌చెరు కాంగ్రెస్ ఎస్సీ సెల్
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- పసుపు నీళ్లతో శుద్ధి చేయడం బీఆర్ఎస్ భూస్వామ్య అహంకారానికి పరాకాష్ట: కాంగ్రెస్ శ్రేణులు





**పటాన్‌చెరు, సెప్టెంబర్ 11: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద నిరసన తెలిపిన దళితులపై బీఆర్ఎస్ నేతలు ప్రదర్శించిన కుల వివక్ష, అహంకారపూరిత వైఖరిపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళితులు నడిచిన నేలను పసుపు నీళ్లతో కడిగి 'శుద్ధి' చేయడం ప్రజాస్వామ్య సమాజంలో అత్యంత హేయమైన చర్య అని, ఇది వారి ఫ్యూడల్ భావజాలానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశ పౌరులందరికీ సమాన హక్కులు, ఆత్మగౌరవంతో బతికే హక్కు కల్పిస్తే, బీఆర్ఎస్ నేతలు మాత్రం దళితులను అపవిత్రులుగా, రాక్షస జాతిగా చిత్రీకరించడం క్షమించరాని నేరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ఆశయాలకు, ప్రజాస్వామ్య విలువలకు బీఆర్ఎస్ నాయకులు తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. ఎర్రవల్లి ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులు తక్షణమే రాష్ట్ర దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని అల్టిమేటం జారీ చేశారు. అలాగే రాజ్యాంగబద్ధమైన శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను కించపరుస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించారు. దళిత వర్గానికి చెందిన వ్యక్తి అత్యున్నత సభాధ్యక్ష స్థానంలో ఉండటాన్ని ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు ఇటువంటి కుసంస్కార వ్యాఖ్యలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు. అధికార దాహంతో దళితుల ఆత్మగౌరవాన్ని కాలరాస్తే చూస్తూ ఊరుకునేది లేదని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా దళిత, ప్రజా సంఘాలను ఏకం చేసి బీఆర్ఎస్ నాయకులను రోడ్లపై తిరగనివ్వకుండా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, సీనియర్ నాయకులు దేవానందం, తెల్లాపూర్ మాజీ కౌన్సిలర్ భరత్, యాదగిరి, జైశ్రీ, మహేష్, శంకరయ్య, పీటర్, నాగేష్, చంద్రయ్య, ప్రవీణ్, రవి, సందీప్, హనుమంతు, కిరణ్, శ్రీను, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 7వ మెగా హెల్త్ క్యాంప్
# 215 మందికి వైద్య పరీక్షలు

**చేగుంట, సెప్టెంబర్ 11 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలంచందాయిపేట్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో, మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం సౌజన్యంతో 7వ మెగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రుతన్, డాక్టర్ ఆకాంక్ష, మార్కెటింగ్ మేనేజర్ పవన్ సహకారంతో లయన్స్ క్లబ్ చేగుంట అధ్యక్షులు రాజనకు రామచంద్రం, హెల్త్ డిస్ట్రిక్ట్ చైర్మన్ స్వర్గం సిద్దిరాములు, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్స్ సెక్రెటరీ ఆకుల సుఖేందర్ పర్యవేక్షణలో ఈ శిబిరం జరిగింది.

గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తమ వంతు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 215 మంది గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వైద్యులు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.




గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రాంచంద్రం, హెల్త్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఆకుల సుఖేందర్, సర్పంచ్ తారుక మహేశ్వరి సాయిబాబా, ఉప సర్పంచ్ పబ్బా నాగేష్, సెక్రెటరీ కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో
# ఉచిత కంటి పరీక్షా శిబిరం

**చేగుంట, సెప్టెంబర్ 11 మెదక్ టుడే న్యూస్**

చందాయిపేట్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్స్ వారిచే 76 మంది పేషెంట్లకు కంటి పరీక్షలు నిర్వహించగా, 17 మందికి శుక్లాలు (మోతియా బిందు) నిర్ధారణ కావడంతో ఆపరేషన్ నిమిత్తం మల్లారెడ్డి హాస్పిటల్ కు పంపించడం జరిగింది.

ఈ సందర్భంగా ఐ క్యాంప్ డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ మంచికట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామాలలో కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా పేదలకు సహాయం చేసిన వారమవుతామని, లయన్స్ క్లబ్ ద్వారా ఉచిత కంటి పరీక్ష కార్యక్రమాలు నిర్వహించి పేదలకు కంటి ఆపరేషన్లకు సహాయపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచంద్రం, హెల్త్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఆకుల సుఖేందర్, సర్పంచ్ తారుక మహేశ్వరి సాయిబాబా, ఉప సర్పంచ్ పబ్బా నాగేష్, సెక్రెటరీ కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.



## చేగుంటలో మండల ఉత్తమ ఉపాధ్యాయులకు
# ఘన సత్కారం గురువులే జాతి నిర్మాతలు



**చేగుంట, సెప్టెంబర్ 11 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన వారిని గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమానికి ఎంపీడీవో చిన్నారెడ్డి, ఎంఈఓ నీరజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చిన్నారెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే నిర్మింపబడుతుందని అన్నారు. మండల విద్యాధికారి నీరజ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదట ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్రపతి అయి ఆ వృత్తికి వన్నెతెచ్చిన మహానుభావుడని అన్నారు. సర్పంచ్ సంద్రు స్రవంతి సతీష్ మాట్లాడు తూ.. అన్ని వృత్తులను తయారు చేసే ఏకైక వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలని అన్నారు. ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైన దని, సమాజ నిర్మాణంలో ఉపా ధ్యాయులు కీలక పాత్ర పోషించాలని అన్నా రు. మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన పీజీహెచ్ఎం లతాంబరావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ, సిద్ధి రాములు, సప్న, శ్రీవాణి, కాజా మొయినుద్దీన్, వెంకటేశ్వర్లు, సంధ్యారాణి, శ్రీనివాస్ రావు, ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, వెంకయ్య, పూర్ణచందర్, తిరుపతి, నర్సింలు, ఎల్లయ్య, సంగీత, జ్యోతిర్మయి, చరందాస్, వనిత, శ్రీలత, స్వప్న, రంజిత్, నాగరాజు, గిరిజ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన సత్యనారాయణ, విఠల్ రెడ్డి, రవిబాబు మరియు సీఆర్పీలు రమేష్, సంతోష్ రెడ్డి, ప్రవీణ్, వినోదలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు కృష్ణారావు, వెంకటరాంరెడ్డి, చందాయిపేట హెచ్ఎం విట్టల్ రెడ్డి, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం నవాత్ సురేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు సిద్దిరెడ్డి, గజగట్ల నాగరాజు, కొంతాలపల్లి పెంటా గౌడ్, మణిరామ్, రావుల వెంకటేష్, జగన్ లాల్, నరసింహారావు, మల్లికార్జున్, మనోహర్ రావు, తిరుపతి రెడ్డి, కృష్ణమూర్తి, బాల పోచయ్య, దేవరాజ్, రాజశేఖర్, చల్లా లక్ష్మణ్, వారాల నరసింహులు, పాండు, రామచంద్రం, కిషన్, రాఘవేంద్ర, బాలకిషన్, రమ, సిద్ధిరాములు, యాదగిరి, రామకృష్ణ, శ్రీనివాస్, సరస్వతి, రాధా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో పోలాల అమావాస్య పండుగ



**చేగుంట, సెప్టెంబర్ 11 మెదక్ టుడే న్యూస్**

శ్రావణ మాసం ముగింపు సందర్భంగా జరుపుకునే పోలాల అమావాస్య రైతుల జీవన విధానంతో ముడిపడిన విశిష్టమైన పండుగ.

చేగుంట మండల కేంద్రంలోని పోచమ్మ గుడి దగ్గర రైతులు, మహిళలు పోలాల అమావాస్యను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. వ్యవసాయంలో ఆరుగాలం రైతుకు తోడుగా నిలిచే ఎడ్లను శుభ్రంగా కడిగి, రంగులు వేసి, గజ్జెలు కట్టి అలంకరించి పూజించి కృతజ్ఞతలు తెలియజేయడం ఈ పండుగ ప్రధాన ప్రత్యేకత.

ప్రకృతి, పశువులు, రైతు జీవితం మధ్య ఉన్న అనుబంధాన్ని చాటిచెప్పే పండుగే పోలాల అమావాస్య అని, ఎడ్లు బాగుంటేనే రైతు బాగుంటాడని రైతులు పేర్కొన్నారు. అనంతరం ఎడ్లకు హారతులు ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## కర్నాల్ పల్లి ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణకు ఘన సన్మానం
# రాష్ట్ర స్థాయి అవార్డు రావడం గర్వకారణం




**చేగుంట, సెప్టెంబర్ 11 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల పరిధిలోని కర్నాల్ పల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టబోయిన సత్యనారాయణకు రాష్ట్ర స్థాయిలో లయన్స్ క్లబ్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు రావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. మన కర్నాల్ పల్లి పాఠశాల ఉపాధ్యాయునికి రాష్ట్ర స్థాయి గుర్తింపు రావడం గ్రామానికే గర్వకారణమని కొనియాడారు. హెడ్ మాస్టర్ సత్యనారాయణ సారథ్యంలో పాఠశాల ఎంతో అభివృద్ధి చెందుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అభినందించారు. ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ.. తాను ఈ అవార్డు పొందడానికి పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ, గ్రామ పెద్దల సహకారం, తోటి ఉపాధ్యాయుని ప్రోత్సాహమే కారణమని, ఈ అవార్డు ఊరికి, పాఠశాలకు దక్కిన గౌరవమని, పాఠశాల విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు బాలచందర్ మాట్లాడుతూ.. ఎల్లప్పుడూ గ్రామ పెద్దల సహకారం ఉంటే పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతాకుల శేఖర్, కుమ్మరి నర్సింలు, బుచ్చంగారి వినేష్ గౌడ్, చింతాకుల శ్రీశైలం, వంశీ రెడ్డి, రాజిరెడ్డి, ప్రవీణ్, నవీన్, మహేందర్, సాయిలు, రాజు, శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

# పర్యావరణ హిత గణపతే ముద్దు

- సృజనాత్మక 'ఎకో-ఏకదంత' కార్యక్రమాన్ని నిర్వహించిన గీతం విద్యార్థులు


**పటాన్‌చెరు, సెప్టెంబర్ 11: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థులు, గణేష్ చతుర్థిని పర్యావరణపరంగా బాధ్యతా యుతంగా జరుపుకోవడాన్ని ప్రోత్సహించేందుకు, ఆసక్తికరమైన, సృజనాత్మకమైన 'ఎకో-ఏకదంత' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయంగా సహజమైన మట్టిని ఉపయోగించి గణేష్ విగ్రహాలను తయారు చేసి, వారు తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. జీవవిచ్ఛిన్నమయ్యే పదార్థాలను ఎంచుకోవడం, విషపూరిత రంగులు, ప్లాస్టిక్ అలంకరణలకు దూరంగా ఉండటం, వ్యర్థాలను తగ్గించడం, సురక్షితమైన, నిర్దేశిత నిమజ్జన పద్ధతులను పాటించడం యొక్క ప్రాముఖ్యతను ఈ కార్య క్రమం చాటి చెప్పింది. గణేష్ చతుర్థి విశ్వా సం, కళ, సమాజం, వేడుకలను అందంగా ఏకం చేస్తుంది. అయితే, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీవోపీ), జీవవిచ్ఛిన్నం కాని అలంకరణలు, హానికరమైన పెయింట్స్ వంటి పదార్థాల వాడకం నిమజ్జనం సమయంలో జలా శయా లు, చెరువులు, నీటి వనరులపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. హరితమయమైన, మరింత బాధ్యతాయుతమైన గణేష్ చతుర్థి దిశగా మొదటి, అత్యంత ముఖ్యమైన అడు గుగా సహజమైన మట్టి విగ్రహాలను ఎంచుకోవాలని ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తూ ఈ కార్యక్రమం ముగిసింది. ఏఐ అనలాగ్, ఇంజనీరింగ్ భవిష్యత్తుపై ఆతిథ్య ఉపన్యాసంఆస్టర్ క్వాంటా వ్యవస్థాపకుడు, ముఖ్య కార్యనిర్వహణాధికారి ప్రదీప్ వి. పైదా, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ఏఐ అనలాగ్, ఇంజనీరింగ్ భవిష్యత్తు' అనే అంశంపై శుక్రవారం విజ్ఞానదాయకమైన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం నిర్వహించింది. ఈ ఉపన్యాసంలో ఏఐ, అనలాగ్ టెక్నాలజీల కలయిక, వీఎల్ఎస్ఐ డిజైన్, సిస్టమ్ ఆవిష్కరణలపై వాటి ప్రభావం, ఇంకా ఇంజనీరింగ్ లో అభివృద్ధి చెందుతున్న పోకడలు, అవకాశాలను విశ్లేషించారు. ఈ ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థులను విమర్శనాత్మకంగా ఆలోచించడానికి, ప్రశ్నలు అడగడానికి, ఇంజనీరింగ్ సవాళ్లను పరిష్కరించడానికి ఆచరణాత్మక పద్ధతులను అన్వేషించడానికి ప్రోత్సహించారు. ఏఐ-సిద్ధంగా ఉన్న సెమీకండక్టర్ డిజైన్ పరిసరాలను అభివృద్ధి చేస్తూ, సెమీకండక్టర్ డిజైన్ ను వేగవంతంగా, మరింత సరసమైనదిగా, అందుబాటులోకి తీసుకురావాల్సిన ఆవశ్యకతను పైదా వివరించారు. సర్క్యూట్ సిమ్యులేషన్ కు వెళ్లే ముందు, విద్యార్థులు మొదట కాగితంపై సమస్యలను ఊహించుకుని, పరిష్కరించాలని ఆయన సూచించారు. అలాగే స్పెసిఫికేషన్ షీట్లను తెలివైన సర్క్యూట్ డిజైన్లుగా మార్చగల ఏఐ సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. విద్యార్థులను లోతుగా ఆలోచించేలా, నిరంతరం నేర్చుకునేలా, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలతో నైపుణ్యం సాధించేలా ప్రోత్సహిస్తూ, గీతం విద్యార్థులకు ఆస్టర్ క్వాంటా సేవలను, పారిశ్రామిక అవకాశాలను విస్తరించడానికి ఒక అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకునేందుకు గల అవకాశాలపై ఆయన ఆసక్తి వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్.ఎం., పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీ గణేష్‌గడ్డ దేవాలయంలో ఘనంగా
# వినాయక చవితి బ్రహ్మోత్సవాలు





- ఈ నెల 14 నుంచి 25 వరకు ప్రత్యేక హోమాలు, పూజలు
- వివరాలు వెల్లడించిన ఆలయ ఈవో లావణ్య

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 11: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రారం గ్రామంలో వెలిసిన ప్రసిద్ధ శ్రీ గణేష్‌గడ్డ సిద్ధి గణపతి దేవాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 25వ తేదీ వరకు వినాయక చవితి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో లావణ్య తెలిపారు. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో, మదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతి స్వామి వారిచే సంకల్పించిన విశేష సేవా కార్యక్రమాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పద్దైన ఏర్పాట్లతో చేపడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల పూజా వివరాలు: సెప్టెంబర్ 14 (వినాయక చవితి): 11 రకాల ద్రవ్యాలతో మహాగణపతికి ప్రత్యేక అభిషేకం, అలంకరణ, పూజ, హోమం. సెప్టెంబర్ 15: సహస్ర మోదక హోమం. సెప్టెంబర్ 16: సుదర్శన హోమం. సెప్టెంబర్ 17: అష్ట ద్రవ్యాలచే గణపతి హవనం. సెప్టెంబర్ 18: 108 కమలాలచే శ్రీ సూక్త హవనం. సెప్టెంబర్ 19: 1008 తమలపాకులచే మన్యు సూక్త హవనం. సెప్టెంబర్ 20: తెల్ల జిల్లేడు పూలతో మహా సౌర హవనం.

సెప్టెంబర్ 21: తెల్ల నువ్వులచే ఏకాదశ రుద్ర హవనం. సెప్టెంబర్ 22: చండీ హవనం. సెప్టెంబర్ 23: పవమాన హవనం. సెప్టెంబర్ 24: నవగ్రహ హవనం. సెప్టెంబర్ 25: మహాగణపతి దుర్వా (గరిక) హవ నం. ఉత్సవాలు జరిగే రోజుల్లో నిత్యం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ ఉంటుందని ఈవో తెలిపారు. చివరి రోజైన 25న స్వామివారి మహా లడ్డూ వేలం పాట, అనంతరం భక్తుల కోలాహలం నడుమ భారీ జాతర నిర్వహిస్తామన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఆలయ ఈవో లావణ్యతో పాటు జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆలయ అర్చకులు, గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వడియారం గ్రామానికి చెందిన ముగ్గురికి
# రూ.1.65 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**చేగుంట సెప్టెంబర్ 11 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన ముగ్గురికి దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ అంకన్నగారి సాయికుమార్ గౌడ్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.

వడియారం గ్రామానికి చెందిన రాజీపేట బెస్త మధుకు రూ. 60,000/-, మొగిలి వసంతకు రూ. 60,000/-, సూరారం విజయ్ కు రూ. 45,000/- చొప్పున మొత్తం రూ. 1, 65,000/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని, అనారోగ్యంతో బాధపడే వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సాగునీరు విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
# మాజీ మంత్రి పువ్వాడ అజయ్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు, విద్యుత్ కష్టాలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు అవసరమైన సాగునీరు, విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శిం చారు. ఎల్ నినో ప్రభావం ఉంటుందని ముందుగానే తెలిసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వ్యవహరించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం వల్ల ప్రస్తుతం పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన కారణంగా పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, రైతులు పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్‌చేశారు

# అసెంబ్లీకి వెళ్లకుండా కావాలనే అడ్డుకున్నారు - ఎన్‌హెచ్ఆర్సీకి బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల ఫిర్యాదు

**హైదరాబాద్ :** అసెంబ్లీ వద్ద తమపై జరిగిన దాడి తీరుపై బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు ఢిల్లీలోని జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. కమిషన్ సభ్యురాలు విజయ భారతితో భేటి అయ్యారు. అసెంబ్లీ వద్ద దాడి తీరును ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి ఆమెకు వివరించారు. మహిళా ఎమ్మెల్యేలను పోలీసులతో అవమానించారని విజయభారతికి ఫిర్యాదు చేశారు. శాసనసభలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని గులాబీ నేతలు చెప్పారు. తమ హక్కులకు విఘాతం కలిగేలా పోలీసులు వ్యవహరించారని వివరించారు. ఎమ్మెల్యేలు కోవా లక్ష్మీ, సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణిదేవిలు ఈ భేటీలో పాల్గొన్నారు.శాసనసభ వద్ద మహిళా ఎమ్మెల్యే నని చూడకుండా తన జుట్టు పట్టుకుని లాగుతూ పోలీసులు అరాచకం సృష్టించే యత్నం చేశారని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు కీచకంగా వ్యవహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమను అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకునే అధికారం పోలీసులకు ఎవరిచ్చారని ఆమె ప్రశ్నించారు. శిఖండి రాజకీయాలు చేస్తున్నారుదాడి ఘటనపై



అసెంబ్లీలో ఒక్క నిమిషం మాట్లాడే అవకాశం ఇవ్వలేదని, స్పీకర్, సీఎం, శాసనసభ వ్యవహారాల మంత్రి స్పందిస్తారని భావించినా అది జరగలేదని సబిత పేర్కొన్నారు. డీజీపీకి ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. మహిళా ఎమ్మెల్యేల వద్ద మగ పోలీసులను పెట్టారన్న ఆమె, పురుష ఎమ్మెల్యేల వద్ద ఆడ పోలీసులను పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శిఖండి రాజకీయాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మాపై దాడిచేసి మా నాయకులపైనే లైంగిక వేధింపుల కేసులు పెట్టారుతమ హక్కులకు భంగం జరిగిందని మానవహక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బీఆర్?ఎస్ నేతలు వెల్లడించారు. తమపైనే దాడులు చేసి తమమీదే కేసులు పెట్టారన్నారు. తమ నాయకులపై లైంగిక వేధింపుల కేసులు పెట్టారన్నారు. అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా ఎమ్మెల్యేలపట్ల కీచకంగా వ్యవహరించారని, తమకు జరిగిన అవమానం చాలా బాధగా అనిపించిందని తెలిపారు. కుట్రలో భాగంగానే ఇదంతా జరిగినట్లు అర్థమవుతోందన్నారు. ఎమ్మెల్యేలను తోసేస్తే కిందపడిపోగా వాళ్లను తొక్కేశారని బీఆర్ఎస్ నేతలు చెప్పారు.అరణ్య రోదనే అవుతోందిమాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి బీపీ పెరిగి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. చాలా మంది శాసనసభ్యులకు దెబ్బలు తగిలాయని, అసెంబ్లీ లోపలికి వెళ్తుంటే యుద్ధ వాతావరణం సృష్టించారని అన్నారు. మూడు రోజులుగా అడుగుతుంటే అరణ్య రోదనే అవుతోందని వివరించారు. అసెంబ్లీలో తమ వాదన వినడానికి కూడా సిద్ధంగా లేరని అన్నారు. అసెంబ్లీ జరిగిన తొలి రోజు అరెస్టు చేశాక తెలంగాణ భవన్?కు తరలించారని చెప్పారు. మహిళా ఎమ్మెల్యేల ఘటనపై డీజీపీ ఆఫీసులో ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# జీహెచ్ఎంసీకి యాడ్ ఏజెన్సీల బకాయిల చిట్టా.

**హైదరాబాద్ :**గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలోని అవుట్‌డోర్ అడ్వర్టైజింగ్ ఏజెన్సీలు భారీగా బకాయిలు పడ్డాయి. ఈ ఏజెన్సీల నుంచి జీహెచ్ఎంసీకి సుమారు రూ. 39.74 కోట్లు (ఖచ్చితంగా రూ. 39,74,15,778) రావాల్సి ఉందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా, పురపాలక-పట్టణాభివృద్ధి శాఖ సెప్టెంబరు 10న శాసనమండలిలో ఈ వివరాలను




సమర్పించింది.ప్రభుత్వం అందించిన నివేదిక ప్రకారం.. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో మొత్తం 452 ఏజెన్సీ ఎంట్రీలు, 1,521 అడ్వర్టైజ్‌మెంట్ యూనిట్లకు సంబంధించి ఈ బకాయిలు పేరుకుపోయాయి. బకాయిదారుల జాబితాలో పలు ప్రముఖ సంస్థలు ఉన్నాయి. ముఖ్యంగా, యూనియాడ్స్ అనే సంస్థ ఒక్క యూనిట్‌కే అత్యధికంగా రూ. 7.71 కోట్లు చెల్లించాల్సి ఉండగా, ఐ క్యాచ్ కమ్యూనికేషన్స్ మరో యూనిట్‌కు సంబంధించి రూ. 6.47 కోట్లు బకాయిపడింది.అత్యధిక యూనిట్లు కలిగిన సంస్థల్లో ప్రకాశ్ ఆర్ట్స్ ముందు వరుసలో ఉంది. ఈ సంస్థకు చెందిన 53 యూనిట్లకు గానూ మొత్తం రూ. 5.35 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటితో పాటు మీడియా కార్ప్ రూ. 5.06 కోట్లు, సీఎంఎస్ఎస్ రూ. 1.79 కోట్లు, అవుట్‌స్పేస్ అడ్వర్టైజింగ్ రూ. 1.86 కోట్ల చొప్పున బకాయిలు చెల్లించాల్సి ఉంది.అవుట్‌డోర్ ప్రకటనల నియంత్రణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చి, జూన్ నెలల్లో 'అవుట్‌డోర్ అడ్వర్టైజ్‌మెంట్ పాలసీ ఫర్ క్యూర్-2026'ను జారీ చేసింది. దీని ప్రకారం.. ప్రైవేట్ ఆస్తులపై ప్రదర్శించే ప్రకటనలకు ఆన్‌లైన్ ద్వారా, ప్రభుత్వ ఆస్తులపై ప్రకటనలకు టెండర్ల ద్వారా అనుమతులు మంజూరు చేస్తారు. అయితే, ఫీజుల వసూలుకు సంబంధించి 2020 నాటి మార్గదర్శకాలు ప్రస్తుతం నిలిపివేతలో ఉన్నాయని, త్వరలోనే సమగ్రమైన కొత్త విధానాన్ని తీసుకురానున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.

# సాగునీరు, విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం


**ఖమ్మం:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు, విద్యుత్ కష్టాలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు అవసరమైన సాగునీరు, విద్యుత్ అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.ఎల్ నినో ప్రభావం ఉంటుందని ముందుగానే తెలిసినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు




ప్రణాళికతో వ్యవహరించకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఎప్పటికప్పుడు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, పోరాటాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం స్పందించకపోవడం వల్ల ప్రస్తుతం పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థ పాలన కారణంగా పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని, రైతులు భారీగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని రైతులకు తక్షణమే అవసరమైన సాగునీరు, విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి అత్యవసర ప్రాతిపదికన సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ డిమాండ్ చేశారు.

# 'ఎనిమీ ప్రాపర్టీ'స్ భూముల్లో ఆక్రమణలు - నాలుగెకరాల్లో తాత్కాలిక నిర్మాణాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములను కొందరు అక్రమార్కులు కొద్ది రోజులుగా మెల్లిమెల్లిగా ఆక్రమించుకుంటున్నారు. సమీపంలోనే ఓఆర్ఆర్, ఎకో పార్కు, బుద్వేల్ లేఅవుట్, రేడియల్ రోడ్డు-2 జంక్షన్ రావడంతో ఈ భూములకు భారీగా డిమాండ్ పెరిగింది.ఖాళీగా ఉన్న భూములను కబ్జా చేద్దామని సుమారు నాలుగెకరాల్లో ఏకంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఫంక్షన్ హాళ్లు, షెడ్లు నిర్మించేందుకు వీలుగా చకచకా పిల్లర్లను వేస్తున్నారు. కళ్లెదురుగా కనిపిస్తున్నా రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.సుమారు 1300 ఎకరాలుకొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములు సుమారు 1300 ఎకరాల వరకు ఉన్నాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇందులో పదుల ఎకరాల్లో దశాబ్దాల క్రితం నుంచి కొందరు రైతులు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. ఎనిమీస్ ప్రాపర్టీస్‌ను పరిరక్షించాలంటూ కేంద్ర హోంశాఖ ఆదేశించడంతో ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, వాటికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిషేధించింది.



సర్వేలు, ఆక్రమణల గుర్తింపుతోనే సరిహైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై రెవెన్యూ అధికారులు ఇటీవలే క్షేత్ర సర్వే చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధుల్లో వందల ఎకరాలున్నాయని, వీటిలో కొన్ని ఎకరాలను రైతులు ఆక్రమించుకోగా వాటి వివరాలను భూ రికార్డుల్లో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. ఎవరైనా ఆక్రమించుకొని ఉంటే ఆక్రమణలు తొలగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశాలపై అధికారులు రిపోర్టు తయారు చేశారు. కొత్వాల్‌గూడలోని ఎనిమీ ప్రాపర్టీస్ భూముల్లో ఆక్రమణలు కూడా ఈ నివేదికల్లో ఉన్నా, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా ఈ భూముల్లో పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఇటువైపు కూడా రావడం లేదు. దీంతో ఆక్రమణలు ఇంకా అలాగే కొనసాగుతున్నాయి.ఆ జాబితాలో 13 వేల ఎకరాలు1962లో భారత్‌పై చైనా దండయాత్ర, 1965-71 వరకు జరిగిన ఇండో-పాక్ యుద్ధం తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న భారతీయుల్లో వందల మంది దేశాన్ని వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం పాకిస్థాన్, చైనా దేశాల్లో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్నారు. ఆ సందర్భంలో ఇక్కడున్న వారి ఆస్తులను 'ఎనిమీ ప్రాపర్టీస్' అంటారు. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ)కి ప్రభుత్వం అప్పగించింది. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల ఎకరాల భూములున్నట్లు కేంద్ర ప్రభుత్వం వద్ద రికార్డులున్నాయి. ప్రస్తుతం ఈ ఆస్తుల్లో 60 శాతం వరకూ ఆక్రమణలకు గురి అవుతున్నాయి. కోర్టుల్లో వివాదాలు కొనసాగుతున్నాయి.

# 'తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు' అన్నట్లుగా రేవంత్, పొంగులేటి వ్యవహారం

**హైదరాబాద్ :** 'తమ్ముడు.. లెట్స్ డూ కుమ్ముడు' అన్నట్లుగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 'కొండల్, తొండల్, అనకొండల్' అన్నట్లుగా కొండల్‌రెడ్డి, తొండల్‌రెడ్డి రాష్ట్రంపై విరుచుకుపడి దోచేస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సెక్షన్ 22ఏ భూ బాధితులతో కేటీఆర్, హరీశ్‌రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలది అంతులేని దోపిడీ అని, అన్నదమ్ములది దారుణమైన భూబాగోతమని ఆరోపించారు. తెలంగాణ రాకముందు రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, భూముల పరిస్థితిపై అనేక



అనుమానాలు ఉండేవని కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ పాలనలో ఆరు నెలల్లోనే కరెంటు, మంచి నీటి సమస్యలు పరిష్కారమయ్యాయని అన్నారు. రియల్ ఎస్టేట్‌కు ఊతమిచ్చేలా కేసీఆర్ ఒకే రోజు పలు జీవోలు ఇచ్చారని తెలిపారు.ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు, బాసర నుంచి భద్రాచలం వరకు వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు అందించారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ పాలనలో రూ.5 లక్షలుగా ఉన్న ఎకరం భూమి విలువ రూ.50 లక్షలకు పెరిగిందన్నారు. దీంతో భూమిని నమ్ముకుంటే నష్టం జరగదనే నమ్మకం ప్రజల్లో ఏర్పడిందని, ఆ నమ్మకంతోనే ప్రజలు కొంత భూమిని కొనుగోలు చేసేవారని తెలిపారు. గాంధీల సామంతుల పాలనలో గజానికో గజదొంగ, గుంటకో గుంటనక్క ఉన్నారని విమర్శించారు.రాష్ట్రంలో బయటకు కనిపించేది ఒక రెవెన్యూ వ్యవస్థ అయితే.. చీకట్లో మరో సమాంతర రెవెన్యూ వ్యవస్థ నడుస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఫైళ్లు ఎవరి ఆదేశాలతో కదులుతున్నాయో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. దళితులు, గిరిజనులకు చెందిన అసైన్డ్ భూములు మాయ మవుతున్నాయని ఆరోపించారు. లగచర్లలో తమ అల్లుడి కోసం రేవంత్‌రెడ్డి గిరిజన భూములు గుంజుకున్నారని కేటీఆర్ ఆరోపిం చారు. హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములపై కేసీఆర్ పాలనలో కొంగరకలాన్‌కు ఫాక్స్‌కాన్ కంపెనీ వచ్చిందని, అక్కడ భూములకు భారీ డిమాండ్ ఏర్పడిందని తెలిపారు. ఆ భూములపై రేవంత్‌రెడ్డి కన్ను పడిందని, వంద ఎకరాల్లోనే రూ.వెయ్యి కోట్ల మాయాజాలానికి సిద్ధపడ్డారని ఆరోపించారు.

# భూ భారతి కాదు, భూ హారతి.. హరీశ్ రావు ఫైర్

**హైదరాబాద్ :** భూ భారతి కాదు.. అది భూ హారతి అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భవన్‌లో భూ భారతి అక్రమాలపై ఆధారాలను బయటపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో రాధ అనే వృద్ధురాలికి చెందిన భూమిని భూ భారతి ద్వారా కబ్జా చేశారు. బాధితురాలికి తెలియకుండానే ఆమె




భూమిని వేరే వారి పేరిట రిజిస్ట్రేషన్ చేశారని మండిపడ్డారు. కేవలం 10 రోజుల్లోనే ఆమె భూమిని ఆమెకు కాకుండా చేశారు. ధరణిని తీసేసి భూ భారతి తీసుకురావడానికి ముఖ్య కారణం ఇదేనని విమర్శించారు.అలాగే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పసుమాముల గ్రామంలో అనుముల తిరుపతిరెడ్డి భూ కుంభకోణాన్ని బయటపెట్టారు. గతంలో అనుముల తిరుపతిరెడ్డికి వ్యతిరేకంగా రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన 5 నెలల్లోనే అనుముల తిరుపతిరెడ్డికి సానుకూలంగా భూమి డాక్యుమెంట్లు మార్చేశారని ఆరోపించారు. ఆ భూమిలో ప్రజలందరూ బిల్డింగ్‌లు కట్టుకుంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం అది వ్యవసాయ భూమి అని అనుముల తిరుపతిరెడ్డి పేరిట డాక్యుమెంట్లు సిద్ధం చేసిందన్నారు.

# కేటీఆర్ ఫోన్ నుంచి ప్రభాస్‌కు ప్రాంక్ కాల్



**హైదరాబాద్ :** తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌కు సంబంధించిన ఓ సరదా సంఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.'ది అండర్ 18 వరల్డ్' ( అనే యూత్ టాక్ షోలో పాల్గొన్న కేటీఆర్‌కు అక్కడున్న చిన్నారులు ఒక క్రేజీ ఛాలెంజ్ విసిరారు. మీ ఫోన్ నుంచి నేరుగా సూపర్ స్టార్ ప్రభాస్‌కు కాల్ చేయాలని కోరడంతో, కేటీఆర్ ఏమాత్రం ఆలోచించకుండా తన వ్యక్తిగత ఫోన్ నుంచి డార్లింగ్ ప్రభాస్‌కు డయల్ చేశారు. అవతలి వైపు నుంచి ప్రభాస్ ఫోన్ లిఫ్ట్ చేసి "గుడ్ ఈవెనింగ్ సార్" అంటూ ఎంతో ఆప్యాయంగా మాట్లాడారు. వెంటనే ఆ చిన్నారులు ఫోన్‌ను తమ చేతిలోకి తీసుకుని సరదాగా ప్రాంక్ చేయడం ప్రారంభించారు. రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తుంటే ఒక ఫోన్ దొరికిందని, చూస్తే ఇందులో మీ నెంబర్ ఉందని, అసలు ఎవరితో మాట్లాడుతున్నామో తెలుసుకోవచ్చా అంటూ ఒక చిన్నారి సరదాగా అబద్ధం ఆడింది. రోడ్డుపై దొరికిన ఫోన్ నుంచి అలా మాట్లాడేసరికి ఆశ్చర్యపోయిన ప్రభాస్, వెంటనే ఎలాంటి మారుమాట్లాడకుండా కాల్ కట్ చేసేశారు. ప్రభాస్ సడన్‌గా కాల్ కట్ చేసేసరికి అక్కడున్న పిల్లలతో పాటు కేటీఆర్ ఒక్కసారిగా గట్టిగా నవ్వుకున్నారు. మళ్లీ ప్రభాస్‌కు ఫోన్ చేసి అసలు విషయం చెప్పారు. తాము ఒక టాక్ షోలో ఉన్నామని, పిల్లలు సరదాగా ఈ ప్రాంక్ చేశారని వివరించడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పిల్లలతో కలిసి తాను చేసిన ఈ సరదా ప్రాంక్ గురించి తెలుసుకుని ప్రభాస్ కూడా నవ్వుతూ సరదాగా ముచ్చటించారు. ప్రస్తుతం ఈ క్యూట్ అండ్ ఫన్నీ వీడియో నెట్టింట వైరల్ అవుతూ అందరినీ అలరిస్తోంది.

# కొండా సురేఖ మాజీ ఓఎస్డీ తండ్రి ఆత్మహత్యాయత్నం

**హైదరాబాద్ :** కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ తండ్రి సుబ్రహ్మణ్యం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వరంగల్?లో కలకలం రేపింది. సుమారు 40 నిద్రమాత్రలు మింగినట్లు సమాచారం. ఈరోజు ఉదయం ఎంతసేపటికీ నిద్రలేవకపోవడంతో కుటుంబ సభ్యులు పరిశీలించగా, సుబ్రమణ్యం అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు గుర్తించారు. వెంటనే వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వైద్యుల ప్రత్యేక పర్యవేక్షణలో ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. అయితే సుబ్రహ్మణ్యం ఆత్మహత్యాయత్నానికి పాల్పడటానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.పలు వివాదాల్లో చిక్కుకున్న సుమంత్ఇటీవల సుమంత్ పలు వివాదాల్లో చిక్కుకున్నారు. తనపై దాడికి పాల్పడ్డారని హైదరాబాద్‌కు చెందిన గొంగిడి హరికృష్ణ అనే



రియల్? ఎస్టేట్? వ్యాపారి మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో సుమంత్?పై పోలీసులు హత్యాయత్నం కేసు (జీరో ఎఫ్ఐఆర్) నమోదు చేసి, జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు.ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న వివరాల ప్రకారంమేడ్చల్-మల్కాజి?గిరి జిల్లాలోని చెంగిచర్ల ఆర్టీసీ కాలనీకి చెందిన హరికృష్ణ రియల్? ఎస్టేట్? వ్యాపారి. అర్జెంటుగా మాట్లాడాలంటూ హరికృష్ణకు సుమంత్ ఫోన్ చేశారు. ఇప్పుడే ఊరి నుంచి వచ్చా, మరుసటి రోజు కలుస్తానని హరికృష్ణ చెప్పాడు. అయినా సుమంత్? వినలేదు. తర్వాత హరికృష్ణ స్నేహితుడు రాము కూడా ఫోన్ చేసి రమ్మని హరికృష్ణకు చెప్పాడు. దీంతో బాధితుడు తన స్నేహితుడు కిరణ్‌తో కలిసి అదే రోజు రాత్రి 9.45 గంటలకు జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ సమీపంలోని రాము కార్యాలయానికి వెళ్లారు. అక్కడ రాముతో పాటు సుమంత్ కూడా ఉన్నారు. బాధితుడు కనిపించగానే తన పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నావంటూ సుమంత్ ఆగ్రహం వ్యక్తం చేసి దుర్భాషలాడారు. అనంతరం ఇనుప రాడ్డుతో హరికృష్ణపై దాడికి పాల్పడ్డారు.అప్పటికే బాధితుడి ఎడమ చేతికి ఫ్యాక్చర్, తీవ్ర గాయాలయ్యాయి. నోటి నుంచి రక్తంతో కూడిన వాంతులు అయ్యాయి. అక్కడికి వచ్చిన ఇద్దరు కానిస్టేబుళ్లు బాధితుడిని అదే రోజు రాత్రి జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లారు. అనంతరం కేసు నమోదు చేయడం కోసం చికిత్స తీసుకొని మళ్లీ వస్తానని హరికృష్ణ చెప్పి వెళ్లిపోయినట్లు ఫిర్యాదులో పెర్కొన్నారు.

## అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు.. హోంమంత్రి కీలక ఆదేశాలు




**అమరావతి, సెప్టెంబర్ 11:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దక్షిణ ఒడిశా--ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉండటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తీరం వెంబడి గంటకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచించారు. ముఖ్యంగా రానున్న మూడు రోజుల పాటు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె కోరారు. వర్షాల ప్రభావంతో ఎలాంటి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. అల్పపీడనం పరిస్థితిపై ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. మరోవైపు సముద్రంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా ఉండే అవకాశం ఉన్నందున మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థ 112, 1070, 1800 425 0101 కంట్రోల్ రూమ్ నంబర్లను అందుబాటులో ఉంచింది.

# లోకేశ్ సవాల్‌కు నేటికి స్పందించని జగన్:


**విజయవాడ, సెప్టెంబర్ 11:**
కూటమి ప్రభుత్వం పూర్తి పారదర్శకంగా డీఎస్సీ పరీక్ష నిర్వహించిందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. దీనిపై తప్పుడు ప్రచారం మానుకోవాంటూ పులివెందుల ఎమ్మెల్యే, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు ఆయన హితవు పలికారు. మరో మూడు డీఎస్సీలను మంత్రి లోకేశ్ నిర్వహించి తీరుతారని ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. శుక్రవారం విజయవాడలో స్థానిక ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ.. డీఎస్సీపై మంత్రి నారా లోకేశ్ బహిరంగ చర్చకు రెడీ అని సవాల్ చేస్తే.. దానిపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇంతవరకు స్పందించ లేదని అన్నారు. డీఎస్సీ ద్వారా16 వేల మందికి ఉద్యోగాలు ఇస్తే ఓర్వలేక పోతున్నారంటూ వైసీపీ నేతల తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. వైసీపీ నేతలు చెబుతున్న అబద్ధాలను ఎవరూ నమ్మరని.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీ నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని తెలిపారు. సాక్షి పేపర్‌లో రాసేది.. ఆ చానెల్‌లో చూపే దానిలో ఏదీ నిజం ఉండదని అసహనం వ్యక్తం చేశారు. స్పోర్ట్స్ కోటాలో పరీక్షలు ఉండవని కూడా వాళ్లకి తెలియదన్నారు. స్పోర్ట్స్ కోటాలో కేటాయింపులు నేరుగా ఉంటాయని వివరించారు. మెరిట్ కోటా ప్రకారం ఎంపికలు ఉంటాయని వివరించారు. డీఎస్సీకి,



ఎపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి వైసీపీ అధినేత వైఎస్ జగన్ అని వ్యంగ్యంగా అన్నారు. బాబాయికి గొడ్డలి పోటు వేసి.. గుండె పోటు అని అబద్ధాలు ప్రచారం చేసిన చరిత్ర జగన్‌దని చెప్పారు. ప్రైవేట్ స్కూల్‌లో ఉద్యోగం చేస్తున్న రామకృష్ణకు డీఎస్సీలో ఉద్యోగం వచ్చిందని వివరించారు. అతడి విషయంలో జగన్ పత్రికలో అబద్ధాలు రాశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకు సజీవ సాక్ష్యం రామకృష్ణ ఇక్కడే ఉన్నారని తెలిపారు. కోడి కత్తి, గొడ్డలి పోటు విషయంలో వైఎస్ జగన్ డ్రామాలు అందరూ చూశారని చెప్పారు. గత ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా మీరు ఇవ్వలేదంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. తమ అధికారులు ఇచ్చిన సమాచారం తప్పు అని నిరూపించాలన్నారు. దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి దీనిపై చర్చించాలంటూ వైఎస్ జగన్‌కు సవాల్ విసిరారు. ప్రజలందరి కుటుంబాల్లో ఆనందం చూడటమే తమ కూటమి ప్రభుత్వం ఉద్దేశమని స్పష్టం చేశారు. ఎపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై విచారణ జరుగుతుందని వివరించారు. దీనిపై త్వరలో నివేదిక వస్తుందనే డీఎస్సీపై బురద జల్లుతున్నారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. ఇలాంటి అబద్ధాల ప్రచారంతో ఈ సారి జగన్ ఎమ్మెల్యే కూడా కాలేడన్నారు. గ్రూప్ వన్ అక్రమాలపై కోర్టు ఆదేశాలతో విచారణ జరుగుతుందన్నారు. ఎపీపీఎస్సీలో అవకతవకలు బయటకు వచ్చిన తర్వాత చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. గ్లోబల్ ప్రచారంతో ప్రజలను వైసీపీ నాయకులు మోసం చేస్తున్నారని మండిపడ్డారు. డీఎస్సీలో ఎంపికై 16 వేల మంది ఉద్యోగాలు చేసుకుంటున్నారని తెలిపారు. తొమ్మిది నెలల తర్వాత ఇప్పుడు అల్లరి చేస్తున్నారని చెప్పారు. అంటే జగన్ ఇప్పటి వరకు కుంభకర్ణుడిలా నిద్ర ఎదీనిపై చర్చించాలంటూ వైఎస్ జగన్‌కు సవాల్ తున్నారా? అని ప్రశ్నించారు. అధికారులు చెప్పింది కూడా వినే పరిస్థితిలో వారు లేరన్నారు. వాళ్ల ఉద్దేశం అబద్ధాలు ప్రచారం చేయడం.. అందుకే వారికి మంచి కనిపించదు.. వినిపించదని వ్యంగ్యంగా అన్నారు. స్పోర్ట్స్ కోటాపై అల్లరి చేస్తున్న వైసీపీ నేతలకు అధికారులు వివరణ ఇచ్చారని గుర్తు చేశారు. డీఎస్సీ కోసం నిర్వహించిన పరీక్షల్లో నిజంగా అభ్యంతరాలు ఉంటే వాటిపి తాము పరిగణలోకి తీసుకుంటామని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు.

# సంక్షేమ క్యాలెండర్ సిద్ధం చేయండి.. కలెక్టర్లకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

**అమరావతి:** కాపు కార్పొరేషన్ నిధులు వెంటనే వినియోగించాలని స్పష్టీకరణవెలగపూడి సచివాలయంలో జిల్లా కలెక్టర్ల సమావేశం రెండో రోజు కొనసాగింది. ఇవాళ సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ విధానాలపై కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేలా ఏయే పథకాన్ని ఏ తేదీన అందిస్తున్నామో స్పష్టంగా పేర్కొంటూ ఒక 'సంక్షేమ క్యాలెండర్' రూపొందించాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అంతేగాక ప్రభుత్వం అందిస్తున్న నగదును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా వారిలో ఆర్థిక అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కులవృత్తులకు ఊతమిచ్చేలా, వాటికి విలువ జోడించే (వాల్యూ అడిషన్) కార్యాచరణ సిద్ధం చేయాలని చంద్రబాబు స్పష్టం చేశారు. చేనేత, చేతివృత్తుల కేంద్రాలను కేవలం అమ్మకపు కేంద్రాలుగా కాకుండా, ప్రజలకు ఒక అనుభూతిని పంచే 'ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు'గా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. కాపు కార్పొరేషన్ రుణాల విషయంలో ఎక్కడైనా నిధులు అందుబాటులో ఉంటే తక్షణమే వాటిని వినియోగించాలని, నిధుల కొరత ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే మంజూరు చేస్తానని హామీ



ఇచ్చారు. 'ఫ్యామిలీ మ్యాపింగ్'పై ముఖ్యమంత్రి అసంతృప్తి గత ప్రభుత్వ హయాంలో అనుసరించిన 'ఫ్యామిలీ మ్యాపింగ్' విధానంపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విధానం వల్ల ఇష్టానుసారంగా పెన్షన్లు, ఇళ్లు కేటాయించారని, ఇది సరైన పద్ధతి కాదని అన్నారు. మన కాన్సెప్ట్ 'కంబైన్డ్ ఫ్యామిలీ' అని, పెద్ద కుటుంబాలకు అధిక ప్రయోజనాలు చేకూరేలా నూతన విధానాలు రూపొందించాలని కలెక్టర్లకు స్పష్టం చేశారు. మైనార్టీల సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణపై సీఎం ప్రత్యేక దృష్టి మైనార్టీల సంక్షేమం, వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణపై సీఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు. వక్ఫ్ బోర్డుకు లెక్కలేనన్ని భూములు ఉన్నప్పటికీ, ఆదాయం మాత్రం నామమాత్రంగానే వస్తోందని అన్నారు. తిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఒక్కరోజే రూ.7 కోట్ల ఆదాయం వస్తుంటే, వేల ఎకరాల ఆస్తులున్న వక్ఫ్ బోర్డు ఆదాయం ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. అధికారులు ఇప్పటికైనా చిత్తశుద్ధితో పనిచేసి, ఆస్తుల నుంచి ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించి మైనార్టీ కమ్యూనిటీకి న్యాయం చేయాలని ఆదేశించారు. "మైనార్టీలు బలహీనంగా ఉన్నారు, వారి కోసం పనిచేయాల్సిన మీరూ బలహీనంగానే ఉన్నారు. ఇకనైనా వారికోసం గట్టిగా పనిచేయండి" అని అధికారులకు స్పష్టం చేశారు.

# జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్



**అమరావతి:** రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యత్నాలపై ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, అయితే దశాబ్దాల పాటు ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకున్న వ్యక్తి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ అక్రమ ఆస్తుల కేసుల్లో విజయసాయిరెడ్డి ఏ-2గా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. "జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ నేరాలు చేయడంలో పార్టనర్స్" అని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో విచ్చలవిడిగా సాగిన నాసిరకం, అక్రమ మద్యం సరఫరా వల్ల రాష్ట్రంలో ఏకంగా 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది తీవ్ర అనారోగ్య పాలయ్యారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయడంతో పాటు వేలాది నాశనానికి కారణమైన జగన్, విఇద్దరూ ప్రజల కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అన్నారు.

## నేతన్నలకు గుడ్‌న్యూస్.. పెన్షన్ దరఖాస్తుకు తొలగిన కీలక అడ్డంకి..



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో నేతన్నలకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నేతన్న భరోసా పెన్షన్ పథకం దరఖాస్తు ప్రక్రియలో కీలక నిబంధన నుంచి సీఎం చంద్రబాబు సర్కార్ మినహాయింపు ఇచ్చింది. ఇకపై పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే నేతన్నలు బ్యాంకు ఖాతా స్టేట్‌మెంట్ సమర్పించాల్సిన అవసరం లేదని చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. బ్యాంకు స్టేట్‌మెంట్‌కు బదులుగా మాస్టర్ వీవర్ ధ్రువీకరణ పత్రంతో పాటు వేతన వివరాలు అందిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. దీని వల్ల అర్హత ఉన్న నేతన్నలు దరఖాస్తు ప్రక్రియలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా 50 ఏళ్లు నిండిన అర్హులైన నేతన్నలందరికీ పెన్షన్లు అందిస్తామని మంత్రి సవిత వెల్లడించారు. అర్హత ఉన్న నేతన్నలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. నేతన్నల సంక్షేమం, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని తెలిపారు. నేతన్నలకు ఆర్థికంగా మేలు జరిగేలా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని మంత్రి సవిత చెప్పారు.

## తిరుమలలో పోటెత్తిన భక్తులు - 13వ తేదీన వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు

తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగింది. శ్రీవారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతోంది. ఈ నెల 12వ తేదీ నుంచి వరుస సెలవులు వస్తుండటంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ దృష్ట్యా ఆదివారం (13వ తేదీ) వీఐపీ బ్రేక్ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. మరోవైపు, శ్రీవారి హుండీ ఆదాయం రికార్డు స్థాయిలో నమోదైంది. సామాన్యులకే టీటీడీ పెద్దపీట : ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. స్వామివారి ఉచిత సర్వదర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు వరుస సెలవులు రానున్నాయి. దీంతో రద్దీ



మరింత తీవ్రం కానుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, సామాన్య భక్తులకు త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు టీటీడీ చర్యలు చఇందులో భాగంగా 13వ తేదీ (ఆది వారం) వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు టీటీడీ అధికారికంగా ప్రకటించింది. సిఫార్సు లేఖల స్వీకరణ నిలిపివేత : ఆది వారం వీఐపీ బ్రేక్ దర్శనాలకు వెచ్చించే సమయాన్ని పూర్తిగా సామాన్య భక్తులకేకేటాయించనున్నారు. తద్వారా సామాను ్యలకు మరింత త్వరగా స్వామి వారి దర్శనభాగ్యం శనివారం రోజున ఎలాంటి సిఫార్సు లేఖలను స్వీకరించబోమని టీటీడీ స్పష్టం చేసింది. భక్తుల సౌకర్యార్థం తీసుకున్న ఈ నిర్ణయాన్ని వీఐపీలు అర్థం చేసుకోవాలని కోరింది. ప్రతి ఒక్కరూ టీటీడీకి సహకరించాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. ఆల్ టైమ్ రికార్డ్ : మరోవైపు తిరుమల శ్రీవారికి గురువారం రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం లభించింది. రూ.6.93 కోట్ల కానుకలు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. టీటీడీ చరిత్రలో ఒక్కరోజులో రూ.6 కోట్లకు పైగా హుండీ ఆదాయం రావడం చాలా అరుదు. గతంలో మూడు సార్లు మాత్రమే ఈ స్థాయి రికార్డు నమోదైంది. ఇప్పుడు తాజా ఆదాయంతో అది నాలుగోసారిగా రికార్డులకెక్కింది. కొందరు అజ్ఞాత భక్తులు భారీగా నగదు, కానుకలు హుండీలో సమర్పించడంతోనే ఈ స్థాయిలో రికార్డు ఆదాయం నమోదైనట్లు తెలుస్తోంది.


# స్థానిక సంస్థల ఎన్నికలపై షర్మిల కీలక నిర్ణయం.. రఘువీరారెడ్డి చైర్మన్‌గా రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు

**అమరావతి** : స్థానిక సంస్థల ఎన్నికలపై దృష్టి సారించిన షర్మి కమిటీలో రుద్రరాజు, పల్లం రాజు, కృపారాణి, తులసిరెడ్డి తదితర నేతలు గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రచించాలని దిశానిర్దేశం ఆంధ్ర ప్రదేశ్‌లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటుకోవడమే లక్ష్యంగా ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పక్కా వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. స్థానిక పోరులో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని వేగవంతం చేయడం కోసం 8 మంది సీనియర్ నాయకులతో కూడిన 'రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ'ని ఆమె ఏర్పాటు చేశారు. ఈ అత్యున్నత




కమిటీకి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యులు, మాజీ మంత్రి రఘువీరారెడ్డిని చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మానిటరింగ్ కమిటీలో మాజీ కేంద్ర మంత్రులు, సీనియర్ నాయకులకు ప్రాధాన్యత కల్పించారు. కమిటీ కన్వీనర్‌గా మాజీ కేంద్ర మంత్రి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేడీ శీలం బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సభ్యులుగా సీడబ్ల్యూసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, మాజీ కేంద్ర మంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, రాజ్యసభ మాజీ సభ్యుడు, పార్టీ అధికార ప్రతినిధి తులసిరెడ్డిని నియమించారు. వీరితో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియా నిర్వహణ, ఎన్నికల సమన్వయ ఇన్చార్జి బాధ్యతలను నెల్లూరు డీసీసీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ రెడ్డికి అప్పగించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గరిష్ఠ సంఖ్యలో స్థానాలను కైవసం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని మానిటరింగ్ కమిటీకి షర్మిల స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధివిధానాల ఖరారు, గెలుపు గుర్రాలైన అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలు, క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాల బాధ్యతలను ఈ కమిటీయే చూస్తుందని ఆమె వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మానిటరింగ్ కమిటీతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు.

## ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలి




**అమరావతి** :
గుంటూరు బాలిక మిస్సింగ్ కేసులో ఏపీ పోలీసులపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పోలీసులు ఉన్నందుకు ప్రభుత్వం సిగ్గుపడాలంది. మూడు నెలలైనా బాలిక ఆచూకీ కనిపెట్టలేకపోయారు. ఇంత సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా కూడా ఒక బాలిక ఆచూకీని కనిపెట్టలేకపోతున్నారా? అసలు మీరు విచారణ చేస్తున్నారంటే మేము నమ్మాలా? అని ప్రశ్నించింది. బాలికను రేపటిలోగా పరచాలని ఉన్నత న్యాయస్థానం డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..